*Postal Regd. No. VSP-142/07-09*

**✶ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు**

*CHRISTAVANAADU Telugu Fortnightly*
*Circulated in Andhra Pradesh*

*HEAD OFFICE : 17-108, SANJAY GANDHI COLONY,*
*HANUMANTHAVAKA JUNCTION,*
*BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40*

**RNI APTEL /2006/17980**
*e-mail : christavanaadu1@yahoo.co.in.*

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 20 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 జూన్ 1-15 పేజీలు : 8 వెల : రూ. 5/-

***ప్రభువైన యేసుక్రీస్తును సర్వశక్తునిగా అభివర్ణిస్తూ....***

ప్రియమైన దేవుని వారలారా!


భూమిపై మనిషెంత గొప్పవాడైనను తన కళ్లెదుట జరుగు అనేక క్రియలను చూచువాడిగానే మిగిలిపోతున్నాడేగాని శాసించలేకపోవుచున్నాడు. ఇందుకు మనకెన్నో ఉదాహరణలు ఆలోచిస్తున్న కొలది తెలుస్తూనే ఉంటాయి. కొన్నిటిని తెలుసుకుందాం. సూర్య, చంద్ర, భూమి, నక్షత్ర, గ్రహాల కదలికలు తుఫాన్లు, అగ్ని పర్వతాలు బ్రద్దలగుట, సునామీలు మొదలగునవెన్నో మనం శాసించజాలనవిగా కనబడ్తాయి. మానవులు వాటినెందుకు శాసించలేకపోవుచున్నారని ఆలోచిస్తే ఈ మహా విశ్వంలో మన పాత్ర బహు స్వల్పం అనిపిస్తుంది. దేవుని నమ్ము వారు (ఆస్తికులు) వాటన్నిటిని శాసించువాడు దేవుడని టక్కున చెప్తారు. శాస్త్రవేత్తలైతే కంటికి కన బడని ఒక మహాశక్తియేదో ఈ విశ్వా న్ని ఒక క్రమంలో పట్టి నడుపు తుందని ఈ మధ్యకాలంలో ప్రకటిం చుట తెలిసిన సంగతే. దానికి డార్క్ మేటర్ అని కూడా నామ కరణం చేసారట! ఈ మహా విశ్వమంత గురుత్వాకర్షణశక్తికలిగి అందున్న




నక్షత్ర గ్రహసముదాయాలన్నీ ఒకదానితో ఒకటి ఢీకొట్టకుండా క్రమంలో తిరుగుట ఆలోచించువారికి అమితాశ్చర్యానికి గురిచేస్తుందనుటలో సందేహమే లేదు. దేవుని శక్తివల్ల ఆయనకు మనపైనున్న అపార ప్రేమవల్ల ఆయన ఆ విశ్వాన్ని తన ఆదుపాజ్ఞలలో ఉంచుకొని

**2లో...**

**మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?**



కె.ఎ.పాల్ × కాంగ్రెస్



7లో...



**'ఫ్లై' అవుతున్న ఫ్లైవోవర్లు**

2లో...

**అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం...**

**చాకిరేవు**

5లో...



**దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం**

3లో...

## రసవత్తరంగా మారిన రాష్ట్రపతి ఎన్నిక

**క్రైస్తవనాడు ప్రతినిధి, న్యూఢిల్లీ:** మన దేశంలో రాష్ట్రపతి ఎన్నిక అత్యున్న తమైనది. సర్వాధికారి అయిన రాష్ట్ర పతి పదవికి గతంలో ఎందరో గౌరవప్రతిష్టలను ఇనుమడింపజేశారు. కొందరు రబ్బరు స్టాంపులా వ్యవహ రించారు. అమెరికాలో అధ్యక్ష పదవి చేపట్టినవారు ప్రధాని పదవి అక్కడ లేదు కాబట్టి అన్ని క్రియాశీలక నిర్ణ యాలు వారే చేస్తారు. కానీ మనదేశంలో రాష్ట్రపతి కేవలం ఉత్సవ విగ్రహమే! ప్రధాని సర్వం సహాధి కారి. కాని కొన్ని కొన్ని సందర్భాల లో రాష్ట్రపతి నిర్ణయాలు క్రియాశీలకం అవుతాయి. లోక్ సభలో ఏ ఒక్కపార్టీకి పూర్తి మెజా రిటీ ఉన్నప్పుడు మాత్రమే రాష్ట్రపతికి పెద్దగా పని ఉండదు. అలాకాని పక్షంలో ముఖ్యంగా త్రిశంకు సభ ఏర్పాటయినపుడు రాష్ట్రపతికి చేతినిండా పని. వి.వి.గిరి రాష్ట్రపతిగా వుండే రోజుల్లో ప్రధానిగా ఇందిరాగాంధీ ఉన్నారు. అప్పట్లో ఉత్తరప్రదేశ్ మంత్రివర్గాన్ని రద్దుచేసి, రాష్ట్రపతి పాలన విధించాలని ఇందిర



సూచనను వి.వి.గిరి వెంటనే ఆమో దించారు. ఇలాంటి సందర్భాల లోనే రాష్ట్రపతిని రబ్బరుస్టాంపు అనడం కద్దు. అలాగని అందరు రాష్ట్రపతులు అలాంటివారు కాదు. నెహ్రూ ప్రధానిగా వుండగా మన ప్రథమ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ హిందూ కోడ్ బిల్లు విషయంలో విభేదించారు. రాష్ట్రపతులుగా చేసిన వారిలో సర్వేపల్లి రాధాకృష్ణన్, ఫక్రుద్దీన్ ఆలీ, డా॥ జాకీర్ హుస్సేన్, నీలం సంజీవరెడ్డి ఉన్నారు. నీలం సంజీవరెడ్డి సమర్థుడైన రాష్ట్రపతిగా పేరు పొందారు. నేటి రాష్ట్రపతి భారతరత్న, దళితుడు, ప్రఖ్యాత శాస్త్రవేత్త, క్షిపణి నిర్మాత అత్యుత్తమ రాష్ట్రపతిగా పేరు పొందారు. ఒక్క సంజీవరెడ్డి తప్ప ఎవరూ ఏకాభిప్రాయంతో రాష్ట్రపతి కాలేదు. కాని నేడు యిటు ప్రతిభా పాటిల్ అభ్యర్థిత్వాన్ని ఖరారుచేశాక చంద్రబాబునాయుడు అండ్ కో ఏకాభిప్రాయం సాధించి కలాంను రెండోసారి రాష్ట్రపతిని చేయాలని నిర్ణయించడం కేవలం దగాకోరు రాజకీయం దీనికి ఎన్‌డిఏ కూడా వత్తాసు పలికే అవకాశం వుంది. ఏది ఏమైనా దేశంలో అత్యున్నత రాష్ట్రపతి పదవిని వివాదాస్పదం చేయడం దురదృష్టకరం. ప్రతిభాపాటిల్‌కు విజయావకాశాలు ఉన్న నేపథ్యంలో తృతీ య ఫ్రంటు నాయకులు దిగజారుడు పద్దతులు అవలంబించరని ఆశిద్దాం!

## ఇందిరమ్మ పథకం అమలులో విశాఖదే ప్రథమస్థానం వైఎస్

క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం, రాష్ట్రం మొత్తంమీద ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల నిర్మాణంలో విశాఖజిల్లాకు మొదటిస్థానం లభిం చింది. ఈ విషయాన్ని గురువారం ముఖ్యమంత్రి జిల్లాలవారీ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్ధారించి, జిల్లా కలెక్టర్ ఎ.కె.సిం ఘాల్‌తో పాటు, హౌసింగ్ డిఎం, మండలాల వారీ ప్రత్యేకంగా నియమితులైన సీనియర్ అధికారులను అభినందించారు. జిల్లాకు 99వేల 526 ఇళ్లు మంజూరు కాగా, ఈ మొత్తంలో 43వేల 125 ఇళ్లు ఇప్పటికే పూర్తయ్యాయి. మరో 20వేల 986 ఇళ్లు రూఫ్ లెవెల్‌కు, 19వేల 652 ఇళ్లు లింటల్ లెవెల్‌కు, 15వేల 708 ఇళ్లు పునాది దశలో ఉన్నాయి. దీనిననుసరించి రాష్ట్రం మొత్తంమీద పూర్తిచేసుకున్న ఇళ్ల జాబితాలో విశాఖ ప్రథమ స్థానంలో వున్నట్టు ముఖ్య మంత్రి వెల్లడించారు. అనంతరం విశాఖజిల్లాలో త్వరితగతిన ఇళ్ల పనులు ఎలా చేస్తున్నారని, మిగిలిన జిల్లా కలెక్టర్లకు మీరు అనుసరించిన విధానాలను వివరించాలని సిఎం ఆదేశించారు. వెంటనే కలెక్టర్ ఎ.కె.సింఘాల్ ప్రతీ మండలానికి ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమిస్తూ బాధ్యతలు అప్పగించానన్నారు. వారు గ్రామాల వారీ క్షేత్రపరిశీలన చేస్తూ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిపై స్వయంగా పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు లోటు పాట్లను సరిదిద్దుకుంటూ లక్ష్యాలు చేరువ కావాలని టార్గెట్లు ఇచ్చామ న్నారు. ఈ విషయంలో ప్రత్యేక అధికా రులు అంకితభావంతో పనిచేయడం వల్లనే త్వరితగతిన ఇళ్లను నిర్మించగలిగినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అధికారు లు, సిబ్బంది పనిచేశారని, ఈ విషయంలో తమకు ముఖ్యమంత్రి ద్వారా లభించిన అభినందనలు వారికే దక్కాలని ఆయన అన్నారు. ఇదిలా వుండగా, విశాఖ తర్వాత ఖమ్మం 39వేల 497 ఇళ్లు (96 వేల 830 కేటాయింపు), కడప 34వేల 284 (ఒక లక్షా 3వేల 678 కేటాయింపు) జిల్లాలు వున్నాయి.

**✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

*(మొదటి పేజీ తరువాయి...)*

చలింపచేస్తున్నాడని, దైవగ్రంథమని క్రైస్తవులు తలచే బైబిలు సంపూర్ణంగా సాక్ష్యమిస్తుంది.

అందునుబట్టి మన కంటికి "కనబడిన, కనబడని" వాటిన్నటినికి అనగా "సర్వమును" తన చిత్త ప్రకారం నడిపే ఆయనను "సర్వ శక్తుడు" అని పూజించుట ఆస్తికుల కు ఆనందాన్నిస్తుంది. శాస్త్రవేత్తలైతే ఈ విశ్వం అంతా ఒక మహా ప్రేలుడు వల్ల సంభవించిందని చెప్తున్నారు. కంటికి కనబడని అతిసూక్ష్మ అణు విచ్ఛిత్తి కారణం గానే ఈ విశ్వం ఏర్పడిందని చెప్తారు. దైవగ్రంథమైన బైబిలు ఏమంటుంది ఈ విషయంలో అని చూస్తే...

***✶ ప్రపంచములు (యుగములు) దేవుని వాక్యము (శబ్ధం) వలన నిర్మాణమైన వనియు, అందునుబట్టి దృశ్యమైనది (కనబడేవిశ్వమంతా) కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు, విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నాము.***

పై లేఖనభాగం వ్రాయబడి నేటికి సుమారు 1900 సంవత్సరంలు పైనే అయిందని ఒక అంచనా, పై లేఖ నాన్ని నేటి శాస్త్రం రుజువు చేసేదిగా కనబడుతుంది. ఆనాడు ఇప్పుడున్నంత శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లేకపోయినను వ్రాయబడిన లేఖనం శాస్త్రవేత్తలను, మనందరిని ఆశ్చర్య చకితులను గావిస్తోందనుట అతిశయోక్తికాదు. బైబిలు విశ్వాసం అంటే ఏమని వివరిస్తోందని చూస్తే **✶అదృశ్యమైనవి ఉన్నవనుటకు రుజువునైయున్నది.**

దేవుని వాక్యం ద్వారా చెప్పబడితే లేక వ్రాయబడితే కనబడని వేవైనా ఉన్నాయని నమ్ముటే విశ్వాసము. దేవుడు కనబడక పోయినను "ఆయన ఉన్నాడనియు, తన్ను వెదుకువారికి ఫలము దయచేయువాడనియు" వ్రాయబడిన లేఖనమే క్రైస్తవులకు ఆదరణ. దేవుని గూర్చి ఇంత గొప్పగా చెప్పిన బైబిలు ఇంకా ఏం చెప్తున్నదోనని లేఖనాలను




పరిశీలిస్తే...

**✶ లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచు వాడునైన దేవుని యెదుట.....**

పై లేఖనమైతే మరెంతో ఆశ్చర్యాన్ని కలిగించుననుటకు సంశయించక్కరలేదు. లేనివాటిని ఉన్నట్టుగా పిలువడమేమిటి? ఆలోచించండి ! అంతకుముందు లేనివి ఉన్నట్టు భావించి పిలవడమే లేనివాటిని ఉన్నట్టుగా పిలువడం. మనమలా పిలిస్తే అందరూ మనల్ని వెర్రివారిగానే జమకడ్తారు. ఎందుకంటే లేనిదాన్ని ఉన్నట్టు మనం ఎవర్ని నమ్మించలేము. మనకు కూడా అలా పిలిచే ధైర్యం ఉండదు. కాని దైవగ్రంథంలో అలా వ్రాయబడిందంటే అది సత్యమే అయితీరాలి. అలా ఏమైనా నేడు మనకు తెలిసినవి వున్నాయా అంటే మొదటిగా మనం గుర్తించవలసింది సకల ప్రాణికోటికి ఆధారభూతాల్లో ఒకటైన నీరు. రెండు గాలులు మిశ్రమే నీరంటే సైన్స్ తెలియని వారికి ఆశ్చర్యమేమోగాని తెలిసిన వారికి చాలా మామూలు విషయమే నేటిదినాల్లో. నీటికి ఫార్ములా $H_2O$ రెండు పాళ్ళు హైడ్రోజన్ వాయువు (గాలి) ఒకపాలు ఆక్సిజన్ వాయువు (గాలి) ల మిశ్రమమే నీరు. ఇలాంటి ఉదాహరణలు కొకొల్లలు ఈ విశ్వంలో కనబడతాయి. ఇప్పటికే శాస్త్రవేత్తల పరిశోధనలో అనేకం బయల్పడుచున్నాయి. ముందు ముందు మరెన్నో బయల్పడవచ్చును.

కాబట్టి బైబిలుకు తెలియని సంగతేదీ ఈ విశ్వం గూర్చి లేదని క్రైస్తవులు సంతోషించి దేవుని ఘనపర్చుటలో ఆనందిస్తుంటారు. ఈ మహావిశ్వం అంతా ఒక క్రమంలో త్రిప్పుతూ మనలను ఈ భూమిపై


(వచ్చే సంచికలో...)

# 'ఫై' అవుతున్న ఫ్లైవోవర్లు



క్రైస్తవనాడు, విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ వాసులకు అనేక సంవత్సరాల నుండి ఫ్లైవోవర్లు ఊరిస్తూ ఎగిరిపోతున్నాయి. ముగ్గురు మేయర్లు మారారు. టిడిపి, కాంగ్రెస్ పాలననూ నగర ప్రజలు చూసారు. ఫ్లైవోవర్లను గూర్చిన వాగ్దానాలు వారూ వీరూ చేసారు. ఆచరణలో ఎవ్వరూ కృతకృత్యులు కాలేదు. ప్రజల ఆశ తీరలేదు.ఎప్పటికి తీరుతుందో తెలీదు. కన్సల్టెన్సీ పేరున వచ్చారు. సర్వేచేసారు, డబ్బుచేసుకున్నారు, వెళ్ళారు. ప్రజల ఇక్కట్లు యధాతథం. మూడు సంవత్సరాలక్రితం సిటీని ఫ్లైవోవర్లతో అత్యాధునిక రహదార్లతో మార్చేస్తాం అన్నారు. అందుకు సంబంధించిన డిజైన్లు స్థానిక దినపత్రికలలో వచ్చాయి. దీనికి సంబంధించి లింకురోడ్డు పాత సెంట్రల్‌జైలు ఆర్‌టిసి కాంప్లెక్స్ వెనుక నగరపాలకసంస్థకు ఎదురుగా చూపించారు. అది నేడు పూర్తయి పెద్దగా ఉపయోగం లేకపోయినా వాడబడుతోంది. దానికి అనుసంధానించే ఫ్లైవోవరు రామాటాకీసు నుండి నగరపాలక సంస్థవరకు వస్తుందో లేదో కూడా నేడు ఎవరికి తెలియదు. సిరిపురం నుండి రైల్వేస్టేషన్ రోడ్డులో మరొక ఫ్లైవోవరు వస్తుందంటారు. ఫ్లైవోవర్లు వేద్దామన్న రోడ్డునందు ప్రజలు ఎన్ని ఇక్కట్లు పడుతుంటారో ఎవరికీ పట్టదు. ఉదయం సాయంత్రాలు ఆమార్గాల్లో ప్రయాణం అంటే అందరికి హడలే. గమ్యం ఎప్పటికి చేర్తారో ఎవరూ చెప్పలేరు. కన్సల్టెన్సీలు మారుతూనే ఉన్నాయి. ఒక కన్సల్టెన్సీవారు రోడ్లు వెడల్పు చేస్తే సరిపోతుందని చెప్పి డబ్బు చేసుకున్నారని తెలుస్తుంది. మరొక కన్సల్టెన్సీ వారైతే ఫ్లైవోవర్లు అవసరం లేదుగాని అండర్ పాత్‌లు జంక్షన్‌లలో వేస్తే సరిపోతుందని చెప్పి డబ్బుచేసుకున్నారని తెలుస్తుంది. అండర్‌పాత్ 7సంవత్సరాల వరకు ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తుందని ఫ్లైవోవరు అక్కరలేదని ఒక కన్సల్టెన్సీ చెప్పి వెళ్ళింది. ఈ మధ్యనే మరలా కొత్తగా ఫ్లైవోవర్లు అవసరమని వేరొక కన్సల్టెన్సీని నియమించినట్లు తెలుస్తుంది. వారు ఈ ప్రాంతాల్లో ఫ్లైవోవర్లు అవసరమేనని చెప్పారట! ఇదైనా ఆచరణలో పెడ్తే నగరవాసులు ఎంతో సంతోషిస్తారు. ప్రస్తుత మేయరు, డిప్యూటిమేయరు ఈ విషయంలో శ్రద్ధ వహించాలని నగరవాసులు ఆశిస్తున్నారు. వీరి హయాంలో నైనా ఈ ఫ్లైవోవర్లు నిర్మిస్తే నగర ప్రజలు ఆనందిస్తారు. అవి ప్రజల్లో వారికి అత్యంత గుర్తింపు నిస్తాయని వారి పేర్లను, ప్రస్తుత పాలక మండల్లోని వారి పేర్లను అవున్నంతవరకూ చాటుతాయని అనేకుల అభిప్రాయం

హైదరాబాద్ ట్రాఫిక్‌ను ఫ్లైవోవర్లతో నియంత్రిస్తూ కొంతైన ఒక కొలిక్కి తీసుకొచ్చినట్లు చూస్తున్నాం. హైదరాబాద్‌ను దర్శించిన విశాఖవాసులు ఆ విషయం గొప్పగా చెప్పుకుంటారు. నగరపాలకులు హైదరాబాద్‌ను చూడలేదా? చూసి ఉదా సీనత వహి స్తున్నారా? అన్పిస్తుంది. విశాఖ వాసులు ఫ్లైవోవర్లు ఎంత త్వరగా వస్తే అంత సంతోషిస్తారు. ప్రస్తుత నగర మేయరు డిప్యూటీ మేయరు ఈ విషయంలో ఎంత వేగిరం గా స్పందించి ఆచరణలో పెడ్తారోనని నగరవాసుల ఆశ. ప్లీజ్ నగర ప్రజల ఆశ తీరుస్తారు కదూ.....



**గమనిక**

**✶ గుర్తువున్న వచనాలు**

**పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.**


వశిష్ట యూనివర్సల్ మ్యారేజెస్

క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల

కన్వర్టెడ్ క్రిస్టియన్స్

సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
|---|---|
| 1-9-286/2, బస్టాప్ దగ్గర, రామనగర్ గుండు, హైదరాబాద్-500044 ఫోన్ : 040-27074090, 9393608090, 9247802007 | 2-5-305/ ఐబబి లేన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్-506001, ఫోన్ : 0870-3209080 9394608090, 93463 57360 |


## క్రైస్తవనాడు ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకసంచికలోప్రకటనల ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 7,000/- | 4,000/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 12,000/- | 6,500/- | 3,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 18,000/- | 10,000/- |
| మధ్య పేజీల్లో | 18,000/- | 10,500/- | 6,000/- |
| చివరి పేజీ | 24,000/- | 13,500/- | 9,000/- |

వివరాలకు

సెల్ నెం.9849134647, 9393121588, 9866113513

**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.**

**క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి 2007 జూన్ వరకు మొత్తం 20 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 20 జూన్ 1-15, 2007

# నమ్మకం

*లోకాన అనేక రకాల నమ్మకాలను గూర్చి వింటుంటాం, చూస్తుంటాం. క్రైస్తవుల్లో ఆ నమ్మకం ఎలా ఉండాలని ఆలోచిస్తే.. క్రీస్తు పేరుతో క్రైస్తవులమని పిలువబడినంత మాత్రాన క్రైస్తవులమవలేమని గుర్తెరగాలి. దేవుడు మనల్ని నమ్మ విధంగాను లోకం మనల్ని నమ్మ విధంగాను జీవిస్తేనే క్రైస్తవజీవితానికొక అర్థం పరమార్థం ఉన్నట్లు. మనచుట్టు పట్ల ఉన్నవారే మనల్ని గౌరవించునట్లు జీవించకపోతే క్రైస్తవునిగా మనం ఫెయిల్ అయినట్లేనని తలంచాలి. క్రైస్తవ కుటుంబం అనేక కుటుంబాలను వెలిగించేదిగా ఉండాలి. మన వెలుగు లోకానికి ప్రకాశింపచేయాలి. దేవుడూ నమ్మక, లోకము నమ్మక జీవించు జీవితం వ్యర్థమని గ్రహించుకోవాలి. క్రైస్తవ కుటుంబస్థుల ప్రేమా, ఆప్యాయతలు ఇతరులను ఆలోచింపచేయాలి. తద్వారా వారు క్రీస్తునెరుగుటకు అవకాశం ఉంటుంది. అలా అందరికీ క్రీస్తును ప్రకటించుటకే మనం క్రైస్తవులమయ్యామని గుర్తించుకోవాలి. మనం మతాలు మార్చువారిగా లోకాన గుర్తింపబడరాదని బహుజాగ్రత్త కలిగి జీవించాలి. క్రైస్తవం మతంకాదని, బైబిల్లో క్రైస్తవం అంటే మార్గమని ఉందని చాటాలి. లోకాన మతభేదాలు సృష్టించువారిలో క్రైస్తవులెట్టి పరిస్థితులలోను కానరాకూడదు. అపుడే దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు సహవాసానికి మనల్ని పిలిచిన పిలుపుకు సంబంధించిన "నమ్మకాన్ని" నిలబెట్టుకొనువారమవుతాము. అట్టి నమ్మకం ఈ లోకాన ఎంతో శ్రేష్ఠమైనది. అందుకొరకే మన జీవితాలు అంకితమని చాటించు విధంగానే మన బ్రతుకుకాలమంతా సాగాలనే ఆశయం కల్గి ఉందాం! అలాగున నమ్మకమైనటువంటి జీవితం జీవించుటకు ఇష్టపడువారికి ప్రభువు సహాయం నిరంతరం ఉంటుంది. అటువంటి వారే తాము నమ్మిన నమ్మకాన్ని కడవరకు కాపాడుకొంటారు. ప్రభుత్వాలవల్ల, ప్రజలవల్ల మెప్పును పొందుతారు. మన బ్రతుకులలో ప్రభువట్టి సహాయం సంపూర్ణంగా దయచేస్తూనే ఉన్నారు. నమ్మకాన్ని నిలబెట్టుకొనుటలో మనకైమనం జాగ్రత్త పడదాం!*

**"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)**

వై.కె.

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9849134647**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**8**

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

భూమి మీద మనం కట్టుకొన్న ఆనకట్టలు ఎన్నో ఉన్నాయి. దానికి ఎన్నో కోట్లు ఖర్చుపెట్టినవి నీళ్ళు నిల్వ ఉంచడానికి ఉపయోగిస్తున్నారు. అవసరమైన సమయంలో నీళ్ళు పోలాలకు వదలటం మనం తరుచూ వింటున్నవిషయమే. దేవుడు తన జ్ఞానంతో ఎన్నో నదులు సముద్రాలు సరస్సులు మొదలుగువాటిని నిర్మించాడని బైబిలు సాక్ష్యమిస్తుంది.

**★ఆయన తన బలము చేత భూమిని సృష్టించెను తన జ్ఞానము చేత ప్రపంచమును స్థాపించెను.**

దేవుడు తన బలము చేత భూమిని చేసాను అని చెప్పున్నారు. తన జ్ఞానం చేత ప్రపంచాన్ని స్థాపించారని తన వాక్యంలో



చెప్పారు. మాటలతో చెప్పి ఒప్పించే దేవుడు కాదాయన. చేతలతో చేసి దాన్ని తన పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించి ఉంచారు.

ఎంత పెద్ద నదులు, సముద్రాలు, సరస్సులు, మొదలగువాటికి దేవుడు ఇసుకను అడ్డంపెట్టి దానిని దాటకుండా తన బలమును చాటి చెప్పారు.

**★సముద్రము దాటలేకుండునట్లును, దాని తరంగము లెంత పొర్లినను అవి ప్రబలలేకయు, ఎంత ఘోషించినను దాని దాటలేకయు ఉండునట్లును నిత్య నిర్ణయముచేత దానికి 'ఇసుకను' సరిహద్దుగా నియమించిన నాకు మీరు భయపడరా?**

సరస్సుల కన్న పెద్దవి నదులు, నదుల కన్న పెద్దవి సముద్రాలు. వీటన్నిటికి దేవుడు ఇసుకను సరిహద్దుగా ఉంచినట్లు బైబిల్లో చూస్తాం.

భూమిమీదే కాకుండా కొండల్లో అరణ్యములలో ఎన్నో నీటిబుగ్గలు ఎన్నో జలపాతాలు దేవుడు మన కొరకు సృష్టించారు. మనం ఎంతో ఆనందముగా సంతోషముగా వాటిని ఆస్వాదించాలని దేవుడు మన మీద ఉన్న అమితమైన ప్రేమతో సృజించారు. వాటిని చూచి ఎంతో సంతోషిస్తారే గానీ అవి ఎలా పుట్టాయి? ఎవరు చేశారు అని ఆలోచించరు. ఒక్క సారి ఆలోచించండి.




**★ చెట్లు లేని మెట్టల మీద నేను నదులను పారజేసెదను. లోయల మధ్యను ఊటలను ఉబుకజేసెదను. అరణ్యమును నీటి మడుగుగాను, ఎండిన నేలను నీటి బుగ్గలుగాను చేసెదను.**

***★అరణ్యమును నీటి మడుగు గాను ఎండిన నేలను నీటి ఊటల చోటు గాను ఆయన మార్చి వారు అచ్చట నివాసపురము ఏర్పరచు కొనునట్లును, పొలములలో విత్తనములు చల్లి ద్రాక్షతోటలు నాటి వాటి వలన సస్యఫల సమృద్ధి పొందునట్లును ఆయన ఆకలి గొనినవారిని అచ్చట కాపురముంచెను***



అని అంటున్నారు. అంటే దేవుడు ఎండిన నేలలో నుండి కూడా నీటిబుగ్గను పుట్టించే శక్తిగలవాడని గ్రహించాలి. అట్టి బలం, జ్ఞానం ఆయనయందు కేంద్రీకృతమైయున్నాయని ఎరగాలి. అరణ్యమును నీటిమడుగుగా చేస్తారని వాక్యం ఎంతో స్పష్టంగా చెపుతుంది. అందును బట్టి సత్యవాక్యమును నమ్మట అన్నివిధాలా మేలు.

***★ అరణ్యములో నీళ్లు ఉబుకును అడవిలో కాలువలు పారును ఎండమావులు మడుగులగును ఎండిన భూమిలో నీటిబుగ్గలు పుట్టును***

ఎడారులలో ఎండతీవ్రత ఎక్కువ అయినను కొన్నిచోట్ల నీరులభించును. వాటిని అచ్చట నీటిమడుగులను పుట్టిస్తున్నారు. ఎండిన భూమిలో నీటిబుగ్గలు పుట్టిస్తాను అని దేవుని వాక్యం చెబుతుంది.


**★ఎడారిలోనదులు పారజేయుచున్నాను.**

-వై.ఎల్. రవిరాజు.(వచ్చే సంచికలో)

KSM

TRAVELS

(Abroad Services)



గల్ఫ్‌లో... ఉద్యోగావకాశాలు

D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S., Visakhapatnam, A.P. **Phone : 0891 - 2520714, Cell :98850 73965**

## గండి మేరీ గ్రేస్‌కు ప్రభువిచ్చిన

# అద్భుత దర్శనము



తాడేపల్లిగూడెం మీటింగ్స్‌కు వెళ్లి తిరిగి వచ్చాను. ఒక గురువారం చాలా జ్వరం వచ్చింది. ఆ జ్వరంతో నేను చాలా భయపడ్డాను. ఒకవేళ ఇప్పుడు మరణిస్తే దేవుని రాజ్యము చేరగలనా అని భయపడి ప్రార్థన చేసుకున్నాను.

తెల్లవారి శుక్రవారం 10 గంటలకు మందిరంలో ప్రార్థనా కూటం. గానీ నేను వెళ్లలేకపోయాను. అయితే పాస్టరు గారు ప్రార్థనకు ఎ గ్రహించాను. ఇది కలా లేక దర్శనమో తెలియదు. ఆత్మల గుంపును చూశాను. అక్కడ నేను చూచింది - ఒకాయన కూర్చుని వున్నారు. ముందు పెద్ద బల్ల వుంది. పెద్ద పుస్తకం ఆ బల్లమీద ఉంది. నేను ఆయనకు సమీపంగా తిరుగుచున్నాను. ఆయన నన్ను చూసి ఇక్కడకుఎందుకు వచ్చావు అని ప్రశ్నించారు. నీకు అక్కడ చాలా పని వుంది. కొన్ని ఆత్మలను రక్షించుకోవాలి. ప్రేమపూర్వకంగా అందరికి సువార్త చెప్పాలి. ప్రభువు రాకడ సమీపంగా ఉంది. నేను వెళ్లడానికి ఇష్టపడుట లేదు. ఏలాగు వెళ్లాలో తెలియుట లేదు.

ఆయన నన్ను దగ్గరకు రమ్మని పిలిచారు. దగ్గరకు వెళ్లాను. అప్పుడు ఆయన పుస్తకంలో పేర్లు ఎవరివి చూడు అన్నారు. అప్పుడు పేర్లు చదివాను. సామ్యూల్‌జాన్ గారిది, తరువాత నాపేరు చదివాను. నాకు చాలా సంతోషం అయింది. ఇక వెళ్లు అన్నారు. మెట్లు చూపించారు. నేను మెల్లగా మెట్లు దిగి వచ్చేశాను. అంతవరకు నన్ను లేపుచున్నారు. లేవడం లేదు. పాస్టరు గారు వచ్చి జావ ఇచ్చారా అని అడిగారు. అంతలో తెలివి వచ్చి జావ త్రాగి నిలబడ్డాను. వెంటనే విషయాలు చెప్పలేకపోయాను. తరువాత చెప్పాను. దేవునికి మహిమ కలుగును గాక!

మా పరిచర్యను గూర్చి మా గురించియు ప్రార్థన చేయాలని పాఠకులను కోరుచున్నాము.

**మా పరిచర్య వివరాలు: బ్రదర్ జి.ఎస్.జాన్, బేతేలు అసెంబ్లీ, పి.ఎం.పాలెం, విశాఖపట్నం -41**

'క్రైస్తవనాడు'లో

శుభాకాంక్షలు తెలుపు ప్రకటనలకు

రూ.300/-మాత్రమే!

(ఈ ప్రకటన సైజు)

మీ ప్రకటన ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారికి తెలుస్తుందని గుర్తించండి!

మీటింగులు,

చర్చి ఫంక్షన్లు

తదితర అవసరాలకు క్లాత్/ డిజిటల్

బ్యానర్లకై సంప్రదించండి

జెసి అమృత ఆర్ట్స్

సెల్ : 9393121588

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు

మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు

తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు

మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు

తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు

మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు

తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు

తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'

ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు

✶ ఇక కొంచెం నిద్రించెదనని కొంచెము కునికెదనని నీవనుచుందువు





# చాకిరేవు



- ఎడిటర్

## అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం... 7

### ✶ వారు నా (దేవుని) యెడల చూపు భయభక్తులు మానవుల విధులను బట్టివారు నేర్చుకొనినవి

పై వచనం దేవుడు మానవులను హెచ్చరిస్తున్నట్లు కనబడ్తుంది. ఆలోచిస్తుంటే పై వచనంలో యదార్థత సంపూర్ణంగా కనబడ్తుంది. నేటి దినాల్లో మానవులెందరో "తమకుతోచిన" విధంగా దేవుని ఆరాధిస్తున్నారు. ఎవరికి ఏదినచ్చితే అదే దేవునిగా మారుతుంది. దాన్నే దేవునిగా ఆరాధిస్తూ జీవితం గడిపేస్తూంటారు. పూజింపబడుతున్నది దేవుడేనా అనే ఆలోచనే లేనివారుగా అనేకులను మనం నిత్యం చూస్తుంటాం. పూజావిధానాల్లోను అనేక పద్దతులు, ఎవరిష్టం వారిదనే చందాన విధులనేర్పరచుకుంటున్నారు. ఇలాగే దేవుని ఆరాధించాలి అనే పద్ధతి మొదట ఎవరు ప్రవేశపెట్టారు? ఇంకోలా ఆరాధిస్తే దేవునికి నచ్చదా? అని ఆలోచించువారు తక్కువ శాతం కనబడ్తారు. ఇలా ప్రశ్నించువారిని

#### రీమాబ్లెస్ సంఘం

మూఢభక్తులు వింతగా చూస్తారు. క్రైస్తవ ఆరాధనలలో అయితే కొన్ని సంఘాలు ఒకలా మరికొన్ని సంఘాలు ఇంకోలా ఆరాధనా కార్యక్రమాలు జరుపుతారు. కాని వారందరూ కలిగియున్నది ఒకే బైబిలు. బైబిలునందు దేవుడు తనను ఎలా ఆరాధించమన్నాడని తెలుసుకున్నవారు, తెలుసుకొనుటకు ఇష్టపడువారు అతి తక్కువగానే కన్పడతారని విజ్ఞుల అభిప్రాయం.అందరూ మూసగా ఆరాధిస్తూ నడిపింపుదారుడెలా చెప్తే అలాగే చేస్తుంటారని పండితులైన క్రైస్తవులు వ్యధ చెందుతుంటారు. ఈ విషయమై బైబిలునందున్న వాక్యం వివరించి చెప్పినా ఎవరూ వినుటకు ఇష్టపడరని కనీసం

#### మెథడిస్టు సంఘం

ఆలోచించరని చెప్తుంటారు. పైవాక్యం మనలో కొందరు దేవునియెడల చూపు భయభక్తులు మానవులు ఏర్పరచిన పద్ధతులను బట్టియేయని, ఆలాగున తనను ఆరాధించుట ఆయన అభీష్టం కాదని లేఖనాలను సంపూర్ణంగా ధ్యానిస్తే గ్రహించొచ్చు. అందువల్లనే పై లేఖనం ద్వారా దేవుడు మానవులను వారు ఏర్పరచిన విధులను బట్టి కాక, తన చిత్త ప్రకారం ఆరాధించవలెనని కోరుచున్నారు. ఒకవేళ అలాగే ఆరాధిస్తాం లేఖనం సంగతి మాకెందుకు అని ఎవరైనా మొండిగా వాదిస్తే వారి ఆరాధన దేవునికి అంగీకారయోగ్యం కాదని తెలుసుకోవాలి. మనుష్యుల పద్ధతి దేవునికిష్టం కాదనే

#### లూథరన్ సంఘం

పైవాక్య భావం. దేవుని గ్రంథంలో (బైబిల్లో) తన ప్రవక్తల ద్వారా తనను ఎలా ఆరాధించాలో దేవుడు ఎక్కడైనా చెప్పారాయనిచూస్తే.....

✶ ***ఒక కాలము వచ్చుచున్నది ఆ కాలమందు ఈ పర్వతములోనైనను యెరూషలేములోనైనను మీరు తండ్రిని (దేవుని) ఆరాధింపరు.... యదార్థముగా ఆరాధించువారు "ఆత్మతోను సత్యము" తోను తండ్రిని (దేవుని) ఆరాధించు కాలము వచ్చుచున్నది, అది ఇప్పుడును వచ్చేయున్నది, తన్ను ఆరాధించువారు "అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు."దేవుడు ఆత్మ గనుక***

#### సియోను మందిరం

***ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యము (వాక్యము) తోను ఆరాధింపవలెననెను.***

దేవుడు తనను ఎలా ఆరాధించాలో స్పష్టంగా తెలియజేసారు. నేటిదినాలలో అనేక సంఘాల యందు ఆరాధన ఎట్టివిధంగా సాగుతుందో మీకును బాగుగా తెలిసిన సంగతే. దేవుని తెలుసుకోవాలన్నా, తెలుసుకొని ఆశీర్వదింప బడాలన్నా దేవుని జ్ఞాన గ్రంథమైన బైబిలును సంపూర్ణంగా ఎరుగుటకు ఆశక్తి కనబర్చాలి.

**(సంఘాలు, వాటి సిద్ధాంతాలపై మీకున్న అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం)**

## తెలుసుకుందాం!


- ❖ ఐస్‌లాండ్‌లో పెంపుడు కుక్క ఉండడం నేరం.
- ❖ ఆవులించినప్పుడు గుండె వేగం 30శాతం పెరుగుతుంది.
- ❖ మెరుపు బారినపడి చనిపోయిన జంతువులను మరే జంతువు స్వీకరించదు.
- ❖ హమ్మింగ్‌బర్డ్స్ వెనక్కి కూడా ఎగరగలవు.
- ❖ దోమ తన శరీరబరువు కంటే ఒకటిన్నర రెట్ల అధికరక్తాన్ని పీల్చుతుంది.
- ❖ పొగతాగనివాళ్ల కంటే తాగేవాళ్లు చక్కెర ఎక్కువ తింటారు.
- ❖ బీవర్ తన శ్వాసను 40 నిముషాలపాటు బిగపట్టగలదు.
- ❖ మహాసముద్రాల్లోని బంగారాన్నంతా వెలికితీసి పంచితే, ఈ భూమ్మీద ప్రతి ఒక్కరికి ఒక కిలోకు తగ్గకుండా వస్తుంది.
- ❖ శ్వాసించడం, మింగడం ఒకేసారి చేయటం సాధ్యంకాదు.
- ❖ చర్మానికి మంచిదని ఈజిప్టురాణి క్లియోపాత్ర గాడిదపాలతో స్నానం చేసేదట.
- ❖ మనుషుల మాదిరిగానే కుక్కలు, పిల్లులు ఎడమచేతివాటం, కుడిచేతివాటం కలిగి ఉంటాయి.
- ❖ రెండు వందల ఏళ్ల క్రితం తలవెంట్రుకలను శుభ్రం చేయడానికి రమ్ బాగా పనిచేస్తుందని నమ్మేవారు. బ్రాందీ వెంట్రుకలకు బాగా బలం ఇస్తుందని బావించేవారు.
- ❖ మూడు నుంచి ఐదు రోజులకోసారి మన శరీరం పొట్టను కప్పుతూ కొత్తపొర (లైనింగ్) ను ఏర్పాటుచేస్తుంది.
- ❖ ప్రపంచం మొత్తంమీద 33 వేలకుపైగా రేడియో స్టేషన్లు ఉన్నాయి.
- ❖ తార్యాంతులా (ఓ రకం విషపు సాలీడు) ఆహారం లేకుండా రెండున్నర ఏళ్ళు బ్రతుకగలదు.
- ❖ తిమింగలాన్ని వేటాడగల ఏకైకజీవి "ఓర్కా"
- ❖ మనిషి పాదాలను తట్టిలేపే అలారాన్ని తయారుచేసారట లియోనార్డ్ డావిన్సీ.
- ❖ శుక్రగ్రహం తప్ప సౌరవ్యవస్థలోని అన్ని గ్రహాలు గడియారానికి వ్యతిరేకదిశలో తిరుగుతాయి.
- ❖ న్యూయార్క్‌లో పార్కింగ్‌ఫైన్ కింద వసూలయ్యే మొత్తం ఏడాదికి 1330 కోట్ల రూపాయలు.
- ❖ ఫిబ్రవరి 19, 1961లో రష్యాలో బానిసత్వం రద్దయింది.
- ❖ ఫిబ్రవరి 20, 1707 మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మరణించాడు.
- ❖ ఫిబ్రవరి 19, 1986లో సుదీర్ఘకాలంపాటు అంతరిక్షంలో సేవలందించిన "మిర్ స్పేస్ స్టేషన్"ను రష్యా ప్రయోగించింది. 8రోజులు తక్కువ 10 సంవత్సరాలు పాటు భూకక్ష్యలో ఉన్న మిర్ మార్చి 23, 2001న దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోయింది.
- ❖ ఫిబ్రవరి 23, 1893లో 'డీజిల్ ఇంజిన్'ను రూపొందించిన రూడాల్ఫ్ డీజిల్ (జర్మన్) దానికి పేటెంటు హక్కులు పొందాడు.
- ❖ ఫిబ్రవరి 24, 1739 కర్నాల్ యుద్ధంలో మొఘల్ చక్రవర్తి మహమ్మద్ షాను నాదిర్షా ఓడించాడు. అప్పుడు ఢిల్లీ నగరాన్ని దోచుకొని సర్వనాశనం చేసిన నాదిర్షా పోతూపోతూ నెమలి సింహాసనాన్ని, కోహినూర్ వజ్రాన్ని వెంట తీసుకువెళ్లాడు.
- ❖ ఫిబ్రవరి 22, 1944 గాంధీజీని గృహనిర్బంధంలో ఉంచిన పూణె ఆగాఖాన్ ప్యాలెస్‌లోనే ఆయన భార్య కస్తూర్బా గాంధీ అస్వస్థతో కన్నుమూసారు.
- ❖ గ్రీకు మహిళలు ఒకప్పుడు తమ వయసును పెళ్లిరోజు నుంచి లెక్కించి చెప్పేవారట.
- ❖ డబ్బునోట్లను కాగితం నుంచి తయారుచేయరు. పత్తి, లినెన్‌ల మిశ్రమంతో చేస్తారు.
- ❖ డైనమెట్ తయారీలో వాడే పదార్థాల్లో పల్లీలు కూడా ఒకటి.
- ❖ గద్ద ఓ చిన్న జింకపిల్లని చంపి, నోట కరచుకుని ఎగిరిపోగలదు.
- ❖ మొదటి ఎలిజబెత్ రాణి మూడునెలలకి ఒకసారి స్నానం చేసేదట. పైగా అవసరం లేకపోయినా తాను తప్పకుండా త్రైమాసిక స్నానం చేస్తానని ప్రకటించేదట.
- ❖ అమెరికాలోని చాలా రాష్ట్రాల్లో దివాలా తీసినవారి అన్ని ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు. పెళ్లి ఉంగరం తప్ప.
- ❖ ఎప్పటికి పాడుకాని పదార్థం తేనె. ఈజిప్టు ఫారోల సమాధులను తవ్వినపుడు దొరికిన తేనెను పురావస్తు శాస్త్రజ్ఞులు రుచిచూసి బాగుందని చెప్పారు.
- ❖ ప్రకాశవంతమైన గ్రహం - శుక్రుడు.
- ❖ సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టుకాలం - 8.3 నిముషాలు.
- ❖ భారతదేశం నిర్మించిన కృత్రిమ ఉపగ్రహాలలో మొట్టమొదటిది - ఆర్యభట్ట.
- ❖ తోకచుక్కకు తోక అంగారకుడు , బృహస్పతి గ్రహాలమధ్య ఉన్నప్పుడు కనిపిస్తుంది
- ❖ ప్రపంచంలో అతి పెద్ద జంతువు - నీలి తిమింగలం.
- ❖ పక్షులు 4 గదుల గుండెను కలిగి వుంటాయి
- ❖ ఊపిరితిత్తుల నుండి వచ్చే గాలిలో కార్బన్‌డైఆక్సైడ్ శాతం - 4.4%

**-సేకరణ వై.ఎల్. రవిరాజు.**

✶ వీటి వలన నీకు దరిద్రత పరుగెత్తివచ్చును

# దశమారడానికి దశమభాగము!





## – సైమన్ డేనీ

1. ఒకడు పోస్టాఫీస్‌కెళ్ళి వుత్తరానికి వాడు అంటించిన స్టాంపులు సరిపోతాయో లేదో అడిగాడు. ఆ కవర్ తీసుకుని, "నీ కవరు బరువెక్కువగా వుంది, యింకా స్టాంపులు అంటించాలి" అన్నాడు. వీడికి మతిపోయింది. అసలే బరువెక్కువైందంటున్నాడు. యింకా స్టాంపులు అంటిస్తే బరువు యింకా పెరిగి పోదా? ఏమిటో ఈ వింత అనుకు న్నాడు. అదిఅంతే! ఆ స్టాంపులు అంటిస్తేనే ఆ వుత్తరం సరిగా వెళ్ళుతుంది. లేకపోతే వెళ్ళదా? వెళ్ళుతుంది గాని, నీవు అంటించవ లసిన ఒక్క రూపాయి అంటించక పోతే, అది చేరిన తర్వాత, అవతలి వారు రెండు రూపాయలు కట్టవలసి వస్తుంది.

2. ప్రతి యింటికి దండయాత్ర వారు రాజస్థాన్‌లో వారికి ఎదురైన ఒక చిన్నవిషయాన్ని గురించి నాచిన్నప్పుడు చదివింది గుర్తు వస్తుంది.

ఎడారిలో వారు ప్రయాణం చేస్తున్నప్పుడు చాలా దాహంతో నడుస్తూవున్నారు. చాలాదూరం వెళ్ళాక, అక్కడ ఒక చేతిబోరింగ్ కనబడింది. ఒక డబ్బా వుంది. ఒక అట్టమీద మాటలున్నాయి., "ఈ డబ్బాలో నీరు ఈ బోరింగ్‌లో వేసి కొడితే చల్లనినీరు వస్తుంది. మర్లా ఆడబ్బాను దయచేసి నీటితో నింపండి".

వీరు చాలాదాహంతో వున్నారు. ఎండకు వీరి శరీరాలు వేడెక్కాయి, ఆడబ్బాలో నీరు వేడిగా వుంది. ఆడబ్బాలో నీరు బోరింగ్‌లో వేసినతర్వాత నీరు రాలేదనుకో, ఏమైపోవాలి? అనుకుని అందరూ ఆడబ్బాలో వేడినీటినే కొంచెం కొంచెం త్రాగారు. అది వేడినీరు కావడంవల్ల వీరి దాహం తీరలేదు, బోరింగ్‌లో వేయడానికి వేరే నీరులేదు.

3. ఇద్దరం నాలుగుచేతులా సంపాదిస్తున్నాం, దానికితోడు మా అమ్మగారింటి దగ్గర్నుండి, మాపొలంలో నుండి, రకరకాలుగా డబ్బులు వస్తుంటాయి అయినా అందరిలాగా, నెల తిరక్కముందే అప్పులు చేయవలసి వస్తుంది. ఈ మాటలు మీరు అనే వుంటారు, వినే వుంటారు. దేవుణ్ణి మోసంచేసే ప్రతివాడు అనుభవిస్తున్న, అనుభవించ వలసిన అనుభవం!

యిపుడు మీరనవచ్చు – అసలే డబ్బు చాలదని చెప్తుంటే, దేవుడి కివ్వమంటారు, అపుడసలే చాలదు కదాండీ! అని. అది అంతే. కవరుమీద స్టాంపులు అంటించాలి, డబ్బాలో నీళ్ళు బోరింగ్‌లో పడేయాలి. యింకోమాట – దేవుడు చెప్పినమాట – మీ ఆహారమును నీళ్లమీద వేయండి! – తినే తిండిని, త్రాగేనీటిని నీళ్ళమీద పడేయడమా? అవును. ఎందుకు? చాలా దినముల తర్వాత అది అభివృద్ధియై మీదగ్గరకే వస్తుంది!

**(వచ్చే సంచికలో...)**

# సింగపూర్ తరహాలో విశాఖి



క్రైస్తనవాడు ప్రతినిధి, విశాఖపట్నం: విశాఖను సింగపూర్, జపాన్, హాంకాంగ్ తరహాలో తీర్చిదిద్దాలన్న ఆశయంతోనే 453 కోట్ల రూపాయలను కేంద్రప్రభుత్వం నుంచి మంజూరు చేయించినట్టు కేంద్ర గనులశాఖ మంత్రి డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి చెప్పారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజధాని ఢిల్లీలో జరిగిన సమావేశంలో విశాఖ మేయర్ జనార్ధనరావు, డిప్యూటీ మేయర్ దొరబాబు, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనాలు పాల్గొన్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా విశాఖ నగరానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను తీసుకువచ్చినట్టు తెలిపారు. బస్ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్టు సిస్టం విధానాన్ని రూ. 453 కోట్లతో ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ పథకంలో భాగంగా నగరంలోని రోడ్లను 100 అడుగులుగా విస్తరించే వెసులుబాటు కలుగుతుందన్నారు. బస్‌బేలతో పాటు ప్రత్యేక కారిడార్, స్కూటర్, కార్లు, పాదచారులకు వేర్వేరు రోడ్లను ఏర్పాటుచేసే అవకాశం కలుగుతుందన్నారు. ఆరు రోడ్లను ఏర్పాటు చేసేందుకు నగరాన్ని సందర్శించిన కేంద్ర కమిటీ అంగీకరించిందన్నారు. సుమారు మూడేళ్లలో ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. విశాఖ నగరానికి అవసరమైన అనేక ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం ద్వారా సాధించడానికి తాను కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# పాత్రికేయుల సంక్షేమమే యూనియన్ ధ్యేయం

## - ప్రెస్ అకాడమీ చైర్మన్ అమర్

క్రైస్తనవాడు ప్రతినిధి, విశాఖపట్నం: ఎ.పి.యు.డబ్ల్యు.జె (ఐజెయు అనుబంధం) శ్రీకాకుళం, విశాఖ అర్బన్, విశాఖ రూరల్, విజయనగరం జిల్లాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో విజయనగరం పట్టణంలో ఉత్తరాంధ్ర ప్రాంతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవులపల్లి అమర్ మాట్లాడుతూ ప్రస్తుతం పాత్రికేయులు పలు ఆటుపోట్లకు గురవుతున్నారన్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎపియుడబ్ల్యుజె ఎన్నో ఒడిదుడులను ఎదుర్కొంటూ విలేకర్ల సంక్షేమానికి పాటుపడుతోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ విలేకర్లకు ఒక గుర్తింపు, విలేకర్లకు బీమా, పత్రికా స్వేచ్ఛకు ఎలాంటి భంగం కలగనీయకపోవడం, విలేకర్లపై దాడులు వంటి అంశాల్లో ఎప్పటికప్పుడు సముచిత నిర్ణయాన్ని తీసుకోవడం జరుగుతోందన్నారు. పాత్రికేయుల ఐక్యతను దెబ్బతీసే శక్తులు విస్తృతమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవాలను గ్రహించి తదనుగుణంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విలేకర్లు ఐక్యంగా ఉంటేనే తప్ప సమస్యలను సాధించుకోలేమని చెబుతూ యూనియన్ తరపున ఇటీవల సాధించిన విజయాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, అమరనాథ్ మూడు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

RNI APTEL/2006/17980 "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" –బైబిల్ Postal Regd. No. VSP-142/07-09

యేసుక్రీస్తును ఆశ్చర్యకరరీతిలో జ్ఞానయుక్తంగా వివరిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ ప్రాచుర్యం మరియు కేంద్రప్రభుత్వం, పోస్టల్ రిజిస్ట్రేషన్ పొందిన మొట్టమొదటి పక్షపత్రిక.

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

e-mail: christavanaadu1@yahoo.co.in
y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

ప్రియమైన దేవునివారలారా!

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక ప్రారంభించబడి దిగ్విజయంగా మొదటి సంవత్సరం పూర్తిచేసుకోబోతుంది. కాబట్టి క్రీ॥శ॥ 2007 ఆగష్టు ద్వితీయార్థంలో తొలివార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవనాడు ప్రత్యేకంగా రూపుదిద్దుకొంటుంది. క్రైస్తవనాడులో మీ ప్రకటనలేవైనా ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలకు తెలుస్తాయి. ఇదొక ప్రత్యేకతగా గుర్తించబడింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ సంచికను మల్టీకలర్‌లో రూపుదిద్దుటకు మీ వంతు సహకారాన్ని మేము కోరుతున్నాం. మీ "వాణిజ్య ప్రకటనలు" "సంఘాల చరిత్ర, కార్యక్రమాలు" "సంస్థలు, సేవాకార్యక్రమములు" "దేశసౌభాగ్యానికి దోహదపడే అంశాలు" "సంస్థల వివరాలు, అధిపతుల వ్యక్తిత్వ, నాయకత్వ ఆధిక్యతలు" మొదలగునవేవైనా మాతో పంచుకొని, తద్వారా అశేషాంధ్ర క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేయాలనే మా అభిలాషను ఆశీర్వదించాలని ఆశిస్తున్నాము. మీరు ఇవ్వదలుచుకున్న వివరాల కొరకు మీ పిలుపుకై మేము వేచియున్నామని గుర్తుంచుకుంటారని నమ్ముతున్నాం. ఈ ప్రత్యేక సంచికలో సమకాలీన విషయాలతోబాటు, బైబిలునందు అనేక ఆశ్చర్యకర సంగతులు, అంశాలు వివరించబడతాయి. బైబిలుపై మీకున్న సందేహాలు తీర్చుకొనుటకు సమయం తక్కువ వుంది. కాబట్టి మీకున్నటువంటి సందేహాలను మాకు వ్రాసి తగు జవాబు ప్రత్యేక సంచికలో పొందగలరు. ఆసక్తిగలవారు వెంటనే వ్రాయండి. యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసం మనందరికిని తోడైయుండును గాక!

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమపరచబడు నిమిత్తమును... మా కొరకు ప్రార్థించుడి –బైబిల్

సంప్రదించండి : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాగుడి వెనుక
హనుమంతవాక జంక్షన్, విశాఖపట్నం – 53040
9849134647, 9393121588, 9866113513

చదవండి! చదివించండి!! సహకరించండి!!!

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్ట్రీలు

*ధారావాహికం-12*

- ఎడిటర్

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

✶ యెహోవానగు నేను నిన్ను మొత్తువాడనై యున్నానని నీవెరుగునట్లు నీయెడల కటాక్షముంచకయు కనికరము చూపకయు నుందును, నీ ప్రవర్తన ఫలము నీవనుభవింపజేసెదను



# కె.ఎ.పాల్ × కాంగ్రెస్

## బైబిల్ ప్రామాణికంగా ఒక సమీక్ష



✶ఆయన నేల నుండి దరిద్రులను లేవనెత్తువాడు పెంటకుప్పల మీద నుండి బీదలను పైకెత్తువాడు

పై వాక్యం కె.ఎ.పాల్ కుటుంబానికి బాగుగా అన్వయిస్తుందనిపిస్తుంది. వారి సొంత సాక్ష్యాలలో వారిని గూర్చి వారా విధంగానే చెప్పుకుంటుంటారు. అలా పైకెత్తిన దేవుడు పడేస్తాడని పడవేయ సమర్థుడని మరచినట్లున్నారని క్రైస్తవులెందరో చెప్పుకుంటున్నారు.

## క్రీ॥శ॥ 2007 జూన్ నెల క్రైస్తవలోకంలో విస్మయం!

## ఘాటుగా స్పందించిన ప్రభుత్వం !!

ఎప్పుడో మరచిపోయినట్లు వారి ప్రవర్తన, మాటలధోరణి, టి.వి.లలో ప్రకటించిన ప్రకటనలే సాక్ష్మిస్తున్నాయి. ప్రభువును ఆయన శక్తిని వీరు ఎప్పుడో మరచి శరీరులను ఆశ్రయించడం మొదలెట్టారు. ఈ విషయం వీరి టి.వి. కార్యక్రమాల్లో ప్రస్ఫుటంగా కనబడ్తుంది. అరగంట ప్రోగ్రాం అందు అధిక సమయం ఈయనగార్ని, వీరి కుటుంబాలను పొగడుకొనుటకే అధికప్రాధాన్యత.

( వచ్చే సంచికలో...)

# కె.ఎ.పాల్ వాదనలను బలపర్చని, సహకరించని క్రైస్తవులు?..

## పిచ్చిప్రేలాపనలుగా జమకట్టబడిన కె.ఎ.పాల్ వాదనలు


## క్రైస్తవులకిది తగునా? అని ప్రశ్నించిన విజ్ఞులైన క్రైస్తవులు

**ముందు ముందు రోజుల్లో క్రైస్తవులెలా మసలుకొని తనయెడల "భయభక్తులు" కలిగి ఉండాలో రుచి చూపించిన ప్రభువైన యేసుక్రీస్తు అని బహిరంగంగానే చర్చిస్తున్న భక్తిపరులైన క్రైస్తవులు.**

**హెచ్చించిన దేవుడే పడద్రోయ సమర్థుడని భయం కలిగి జీవించాలని లేఖన పండితులైన వారి హెచ్చరిక!**

ఇప్పటివారి జీవితాలలో ప్రవర్తన చూస్తుంటే గత జీవితం గుర్తు లేనివారుగానే కనబడ్తున్నారని మునుపు వారినెరిగినవారు వ్యాఖ్యానిస్తున్నారు. వారు ఆర్థికంగా ఎదిగిన తరువాత అంతవరకు వారికి అనేకవిధాల సహకరించిన వారిని గుర్తుపట్టనట్లు ప్రవర్తిస్తుంటారని వినికిడి. మను ష్యులను మర్చిపోతే పర్వాలేదేమోగాని ప్రభువునే మర్చిపోయే స్థితికి ఎదిగితే ఎలా? అని వారి ప్రవర్తనను సమీపం నుండి చూసిన వారనేకులు ఆంధ్రా అంతటా బహిరంగంగానే చర్చి స్తుంటారు. ఇవన్నీ కె.ఎ.పాల్‌కు వారి కుటుంబ స్థులకు తెలియవా అంటే తెలుసనే ఎందరో సాక్ష్య మిస్తుంటారు. ఎంత తెలిసినావారు పట్టించుకోరని మార్పు చెందుటకు ఇష్టపడు మనస్సు వారికెప్పుడో పోయిందనే విషయంపై క్రైస్తవుల్లో బహిరంగ చర్చలే జరుగుచున్నాయి. క్రైస్తవలోకంలో వారికిటువంటి పేరుంటే వారినెవరు సమర్థిస్తారు? ప్రభువా?

ప్రభువసలే సమర్థించరు సుమా! ఎందుకనగా వీరు ప్రభువును అన్నివిధాలా, అన్నిటా సమర్థుడని




కాకినాడలోని కె.ఎ.పాల్ శాంతి మహోత్సవాల బేనర్




మీటింగ్‌కు హాజరైన జనం




కాకినాడలో చిరిగిపోయిన కె.ఎ.పాల్ శాంతి మహోత్సవాల బేనర్



దగ్ధం అవుతున్న హోర్డింగ్




పాడెక్కిన 'పాల్'!!

RNI APTEL/2006/17980



# బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ ప్రసంగీకులుగా

# దైవసేవకుల సదస్సు మచిలీపట్నం



Bishop Dr. **K.JOHN PETER**
Founder & President
United Pastor's Fellowship,
Greater Visakha

క్రైస్తవనాడు ప్రతినిధి, మచిలీపట్నం:

జూన్ 07-2007న మచిలీపట్నంలో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ప్రసంగీకులుగా దైవసేవకుల సదస్సు గాడెల్లి వారి కళ్యాణ మండపంలో జరిగింది. మచిలీపట్నం ప్రాంతంవారే కాక పరిసర ప్రాంతీయులైన కాపర్లనేకులు వచ్చారు. కాపర్లను బలపర్చు వాక్యానుసార బోధతో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ వారినెంతో బలపర్చారు. రాబోవు రోజుల్లో సేవ మరింత బలపడాలని ఉద్ఘాటించారు. సేవకులు బలపడితేసేవ దానంతటదే బలపడుతుందని గుర్తుచేసారు. సదస్సును ఆద్యంతం క్రమంగా జరుగునట్లు స్థానిక కాపరి రమేష్ తగు ఏర్పాటు చేసారు. ముందు ముందు రోజుల్లో ఆ ప్రాంతాలందు అనేక మందిరాల నిర్మాణానికి, కాపర్లను అన్ని విధాలా బలపర్చుటకు ప్రభువు చిత్తమైతే తనవంతు సాయం చేస్తానని వాగ్ధానం బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ చేసారు. అందుకై వారందరు ఏకమనస్సుతో ప్రభువును వేడుకుంటూ ప్రార్థించాలని చెప్పారు. క్రీస్తు సేవబలంగానే ఉన్న మచిలీపట్నం పరిసర ప్రాంతాలయందు ఇంకెంతగా బలపడుతుందో వేచి చూడాల్సిందే. బలపడాలని ప్రార్థించుట ప్రతి క్రైస్తవుని బాధ్యతగా భావించి ప్రార్థించాలి!



↑ హాజరయిన దైవసేవకులు ↓



## 'క్రైస్తవనాడు' పాఠకులకు కృతజ్ఞతాపూర్వక వందనాలు

ప్రియులారా! **క్రైస్తవనాడు** పక్షపత్రిక స్థాపించి మొదటి సంవత్సరం ముగింపులోకి వచ్చేశాం! ఇంతవరకూ మీరు చూపిన ఆదరాభిమానాలను మేము మరువలేము. మీరు **క్రైస్తవనాడు** కొరకు వెచ్చించిన ప్రతి రూపాయి పత్రికాభివృద్ధి కొరకును, దేవుని సువార్త కొరకును వాడబడుతున్నది. ప్రభుసేవా కార్యక్రమాలు మేము ఈ సంవత్సర కాలంలో ఎన్నో జరిగించామంటే దానికి కారణం మీ ప్రోత్సాహమేనని మరొక మారు తెలియజేస్తున్నాం. మీరిచ్చే ప్రతి చందా పత్రిక అవసరాలకు పోను మిగిలింది సువార్తా కార్యక్రమాలకు ఉపయోగిస్తూ ప్రభుసేవలో మిమ్ములను పాలిభాగస్తులను చేయు భాగ్యం ప్రభువు **క్రైస్తవనాడు** ద్వారా మాకిచ్చినందుకు దేవునికి స్తోత్రములు. మీ మీ సంస్థల, వ్యక్తిగత శుభాకాంక్షలు తెలియజేసి **క్రైస్తవనాడు**ను మరింత బలపర్చాలని ఆశిస్తున్నాం. మొదటి వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆగస్టు ద్వితీయార్థ సంచికగా వస్తుంది. ఆ పత్రిక ప్రభువును మరింత ఘనపర్చువిధంగా ఉండాలని భావిస్తున్నాము. అందునిమిత్తము పాఠకులైన సహోదరులందరూ ప్రార్థించాలని ఆశిస్తున్నాం! ప్రార్థిస్తారు కదూ...!

**- మీ ఎడిటర్**



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20